# ధ్యానంతోనే మానసిక ప్రశాంతత

- పీఎస్ఎస్ఎం ఫౌండర్ పరిమళ పత్రీ
- మహేశ్వర మహా పిరమిడ్‌లో కొనసాగుతున్న పత్రీజీ ధ్యాన మహాయాగాలు
- అలరిస్తున్న గాయకుల గీతాలాపనలు, కళాకారుల నృత్య ప్రదర్శనలు


ధ్యాన మహాయాగంలో మాట్లాడుతున్న పరిమళ పత్రీ

కడ్తాల్, డిసెంబర్ 30 : నిత్య ధ్యాన సాధనతో జ్ఞానం, మానసిక ప్రశాంతత లభిస్తున్నదని... మహేశ్వర మహా పిరమిడ్, పత్రీజీ శక్తిస్థల్ ప్రపంచ ధ్యాన ప్రధాన కార్యాలయంగా విరాజిల్లుతున్నదని పీఎస్ఎస్ఎం గ్లోబల్ ఫౌండర్ పరిమళ పత్రీ అన్నారు. మండల కేంద్రం సమీపంలోని కైలాసపురి మహేశ్వర మహా పిరమిడ్‌లో, ది పిరమిడ్ స్పిరిచ్యువల్ ట్రస్టు చైర్మన్ విజయభాస్కర్‌రెడ్డి ఆధ్వర్యంలో జరుగుతున్న పత్రీజీ ధ్యాన మహాయాగాలు శనివారం నాటికి పదో రోజుకు చేరుకున్నాయి. ఉదయం 5 నుంచి 8 గంటల వరకు నిర్వహించిన, ప్రాతఃకాల ధ్యానంలో ఆధ్యాత్మిక గురువులు, ధ్యానులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ధ్యానులనుద్దేశించి పరిమళ పత్రీ మాట్లాడుతూ.. ధ్యానంతో ఒత్తిడి తగ్గిపోయి మనస్సు ప్రశాంతంగా ఉంటుందని తెలిపారు. మనలో మనం కలిసిపోవడమే ధ్యానమని, ధ్యానంతో అపారమైన జ్ఞానం, ఆనందమయ జీవితం పొందవచ్చని పేర్కొన్నారు. మంచి ఆలోచనలు, సద్గుణాలు కలిగి ఉన్న వారికి మంచి భవిష్యత్తు ఉంటుందన్నారు. 2024లో నిర్వహించే ధ్యానసభలకు పత్రీజీ మహిళా ధ్యాన యాగంగా నామకరణం చేసినట్లు పేర్కొన్నారు.

**సుభాష్ పత్రీజీ ముందుచూపుతో..**

పరిణిత పత్రీ మాట్లాడుతూ.. సుభాష్ పత్రీజీ ముందుచూపుతో ఆత్మ గ్రంథాలను అధ్యయనం చేసి, జ్ఞానాన్ని ధ్యానులకు అందించారని తెలిపారు. పత్రీజీ శిష్యులు ఎంతో మంది జ్ఞాన యోగులుగా మారి ప్రపంచానికి ధ్యానం నేర్పుతున్నారని తెలిపారు. విజయభాస్కర్‌రెడ్డి మాట్లాడుతూ.. ప్రపంచ స్థాయిలో పత్రీజీ శక్తిస్థల్ నిర్మాణాన్ని చేపడతామని తెలిపారు. శక్తిస్థల్ నిర్మాణానికి పాల్వంచ గ్రామానికి చెందిన జయశ్రీ రూ.లక్ష విరాళంగా అందజేశారు. ధ్యాన వేదికపై నిర్వహిస్తున్న గాయకుల గీతాలాపనలు, సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకుంటున్నాయి. కార్యక్రమంలో పిరమిడ్ ట్రస్ట్ చైర్మన్ విజయభాస్కర్‌రెడ్డి, సభ్యులు హన్మంతురాజు, సాంబశివరావు, శ్రీరామ్‌గోపాల్, రాఘవరావు, శివప్రసాద్, దామోదర్‌రెడ్డి, శివప్ప, కిషన్‌రెడ్డి, మహేశ్వరి, మాధవి, లక్ష్మి, నవకాంత్, తహసీల్దార్ ముంతాజ్, సీఐ శివప్రసాద్, ధ్యానులు పాల్గొన్నారు.


ధ్యానంలో పాల్గొన్న ధ్యానులు


కళాకారుల నృత్య ప్రదర్శన


గీతాలు ఆలపిస్తున్న గాయకురాలు దామినీ బృందం

# వచ్చే ఐదేండ్లలో రూ.300కోట్లతో అభివృద్ధి

- పాలమూరు-రంగారెడ్డి లిఫ్టు ఇరిగేషన్ పనులను పూర్తి చేస్తాం
- రాష్ట్ర శాసన సభ సభాపతి గడ్డం ప్రసాద్‌కుమార్


వికారాబాద్: సమావేశంలో మాట్లాడుతున్న రాష్ట్ర శాసనసభ సభాపతి గడ్డం ప్రసాద్‌కుమార్

వికారాబాద్, డిసెంబర్ 30 : వచ్చే ఐదేండ్లలో రూ.300 కోట్లతో వికారాబాద్ జిల్లాను అన్ని రంగాల్లో అభివృద్ధి పరుస్తామని రాష్ట్ర శాసనసభ సభాపతి గడ్డం ప్రసాద్‌కుమార్ అన్నారు. శనివారం ధారూరు మండల పరిధిలోని కోట్‌పల్లి ప్రాజెక్టు వద్ద స్థానిక యువతకు ఉపాధి కల్పించాలనే ఉద్దేశంతో గతంలో మూతపడిన బోటింగ్‌ను తిరిగి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గతంలో ఇచ్చిన హామీ మేరకు కోట్‌పల్లి ప్రాజెక్టులో బోటింగును ప్రారంభించినట్లు చెప్పారు. పాలమూరు-రంగారెడ్డి లిఫ్ట్ ఇరిగేషన్, ప్రాణహిత చేవెళ్ల ప్రాజెక్టుల పనులను పూర్తి చేసి జిల్లాకు నీరు అందిస్తామన్నారు. రూ.200 కోట్లతో టూరిజం కింద అనంతగిరిగుట్టను అభివృద్ధి చేస్తామన్నారు. మత్స్యకారుల సంఘాల్లో ఉన్న సమస్యలను పరిష్కరించి అందరికీ సమానంగా ఉపాధి అవకాశాలు కల్పించేలా మత్స్యశాఖ అధికారి చర్యలు చేపట్టాలని ఆదేశించారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ రాహుల్ శర్మ, అటవీ శాఖ జిల్లా అధికారి జ్ఞానేశ్వర్, ఇరిగేషన్ ఈఈ సుందర్, వికారాబాద్ ఆర్డీవో విజయకుమారి, మత్స్యశాఖ జిల్లా అధికారి చరితారెడ్డి, చేవెళ్ల మాజీ ఎంపీ కొండా విశ్వేశ్వర్‌రెడ్డి, ధారూరు ఎంపీపీ విజయలక్ష్మి, స్థానిక ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

**తెల్లరేషన్ కార్డు ఉన్న ప్రతి కుటుంబం..**

మోమిన్‌పేట : తెల్ల రేషన్ కార్డు ఉన్న ప్రతి కుటుంబం తెలంగాణ ప్రభుత్వం అమలు చేస్తున్న 6 గ్యారెంటీలకు దరఖాస్తు చేసుకోవాలని స్పీకర్, వికారాబాద్ ఎమ్మెల్యే గడ్డం ప్రసాద్‌కుమార్ అన్నారు. శనివారం మండల కేంద్రంలో ప్రజాపాలన దరఖాస్తుల స్వీకరణను పరిశీలించారు. కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. కార్యక్రమంలో సర్పంచ్ శ్రీనివాస్ రెడ్డి, ఎంపీపీ వసంతావెంకట్, పీఏసీఎస్ చైర్మన్ విష్ణువర్ధన్ రెడ్డి, ఎంపీటీసీ రోజా, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు శంకర్, జిల్లా అధికారులు, మండల అధికారులు పాల్గొన్నారు.

# రాజీమార్గమే రాజమార్గం


ఇబ్రహీంపట్నం: లోక్‌అదాలత్‌లో మాట్లాడుతున్న హైకోర్టు జడ్జి సామ్ కోశాయ్

ఇబ్రహీంపట్నం, డిసెంబర్ 30 : రాజీ మార్గానికి మించిన రాజమార్గం లేదని హైకోర్టు జడ్జి, న్యాయసేవాధికార సంస్థ రాష్ట్ర ఎగ్జిక్యూటివ్ చైర్మన్ సామ్‌కోశాయ్ అన్నారు. శనివారం జాతీయ న్యాయ సేవాధికార సంస్థ, రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ ఆదేశాల మేరకు రంగారెడ్డి జిల్లాలోని అన్ని కోర్టు ప్రాంగణాల్లో జాతీయ లోక్‌అదాలత్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సామ్‌కోశాయ్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. లోక్ అదాలత్‌లో కేసు రాజీ అయితే ఇరు వర్గాలు గెలిచినట్టేనని అన్నారు. అనంతరం రాచకొండ పోలీసు కమిషనర్ సుధీర్‌బాబు మాట్లాడుతూ.. జిల్లా వ్యాప్తంగా 7లక్షల పైగా కేసులు పరిష్కారమయ్యాయని తెలిపారు. కార్యక్రమంలో రాష్ట్ర సేవాధికార ముఖ్య కార్యదర్శి గోవర్ధన్ రెడ్డి, జిల్లా న్యాయసేవాధికార సంస్థ కార్యదర్శి సీనియర్ సివిల్ జడ్జి ఇందిర, జిల్లా మెట్రోపాలిటన్ సెషన్స్ జడ్జి పట్టాభిరామరావు, ఎల్‌బీనగర్ డీసీపీ సాయి, జిల్లా జడ్జిలు, న్యాయవాదులు పాల్గొన్నారు.

**25వేల కేసులు పరిష్కారం**

**వికారాబాద్ :** జాతీయ లోక్ అదాలత్‌లో జిల్లాలోని వికారాబాద్, కొడంగల్, పరిగి, తాండూరు నియోజకవర్గాల్లోని కోర్టుల్లో మొత్తం రాజీ అయిన కేసులు 25వేలు పరిష్కారమయ్యాయని న్యాయసేవాధికార సంస్థ జిల్లా చైర్మన్, జిల్లా ప్రధాన న్యాయమూర్తి కె.సుదర్శన్ తెలిపారు. శనివారం జిల్లా న్యాయసేవాధికార సంస్థ ఆధ్వర్యంలో వికారాబాద్ జిల్లా కోర్టు ఆవరణలో జాతీయ లోక్ అదాలత్ నిర్వహించారు. వాహనాల ప్రమాదాలు, డ్రంక్ అండ్ డ్రైవ్, భూతగాదాలు, భార్యాభర్తలు తదితర కేసులకు సంబంధించి ఇరువర్గాలు రాజీ పడ్డారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. లోక్ అదాలత్‌లో ఇరుపక్షాలు రాజీ పడితే ఆ కేసులో వారిద్దరూ గెలిచినట్లేనని అన్నారు. కార్యక్రమంలో ఎస్పీ కోటిరెడ్డి, సీనియర్ సివిల్ న్యాయమూర్తి, జిల్లా న్యాయసేవాధికార సంస్థ కార్యదర్శి డీబీ శీతల్, ప్రిన్సిపాల్ జూనియర్ న్యాయమూర్తి శ్రీకాంత్, అదనపు న్యాయమూర్తి శ్రుతీదూత, పబ్లిక్ ప్రాసిక్యూటర్ రాజేశ్వర్, అన్వేశ్ సింగ్, సమీనాబేగం, వికారాబాద్ బార్ అసోసియేషన్ ఉపాధ్యక్షుడు శంకరయ్య, సభ్యులు గోవర్ధన్ రెడ్డి, సంపూర్ణాఆనంద్, యాదవ్ రెడ్డి, కమాల్ రెడ్డి, బస్వరాజ్ పటేల్, మాధవ్‌రెడ్డి, నాగరాజు, శ్రీనివాసరావు, న్యాయవాదులు తదితరులు పాల్గొన్నారు.

# 'పేదలకు మెరుగైన వైద్యం అందిస్తాం'

షాబాద్, డిసెంబర్ 30: షాబాద్ ప్రభుత్వ దవాఖానను అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి పేదలకు మెరుగైన వైద్య సేవలందించనున్నట్లు జిల్లా ఉప వైద్యాధికారి డాక్టర్ దామోదర్ అన్నారు. శనివారం మండల కేంద్రంలోని ప్రభుత్వ దవాఖానను సందర్శించారు. అనంతరం దవాఖానలో సెర్ఫ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో జరుగుతున్న అభివృద్ధి పనులను పరిశీలించి, సిబ్బందిని అడిగి వివరాలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... కార్పొరేట్‌కు దీటుగా ప్రభుత్వ దవాఖానల్లో పేదలకు నాణ్యమైన వైద్యసేవలు అందించేందుకు కృషి చేస్తున్నట్లు తెలిపారు. ఇప్పటికే సెర్ఫ్ ఫౌండేషన్ సహకారంతో చందనవెల్లి దవాఖాన రూపురేఖలు మారిపోయినట్లు చెప్పారు. ఆయన వెంట డాక్టర్ శ్రీనివాస్‌రెడ్డి, ఫార్మాసిస్ట్ కుర్మ శంకర్, హెల్త్ అసిస్టెంట్ గోపాల్, సిబ్బంది తదితరులు ఉన్నారు.


సిబ్బందితో మాట్లాడుతున్న ఉప వైద్యాధికారి దామోదర్

# కరోనా కట్టడికి ముందస్తు చర్యలు


కన్హాలో మెడికల్ క్యాంపును పరిశీలిస్తున్న జిల్లా వైద్యాధికారి వెంకటేశ్వరరావు

నందిగామ, డిసెంబర్ 30 : కరోనా కట్టడికి ముందు జాగ్రత్త చర్యల్లో భాగంగా మెడికల్ క్యాంపులు ఏర్పాటు చేసినట్లు రంగారెడ్డి జిల్లా వైద్యాధికారి బి.వెంకటేశ్వరరావు అన్నారు. శనివారం నందిగామ మండలం కన్హాశాంతి వనంలో ఏర్పాటు చేసిన మెడికల్ క్యాంపును షాద్‌నగర్ ఉపవైద్యాధికారి విజయలక్ష్మితో కలిసి ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. కన్హాశాంతి వనానికి ఇతర దేశాల నుంచి అభ్యాసీలు తరచూ వస్తుండడంతో కరోనా వ్యాప్తి చెందుతున్నదని గుర్తించి ముందు జాగ్రత్తగా మెడికల్ క్యాంపు ఏర్పాటు చేసి చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు.

# ఆరు గ్యారెంటీ పథకాలకు దరఖాస్తు చేసుకోవాలి


అధికారులతో మాట్లాడుతున్న జడ్పీ సీఈవో జానకీరెడ్డి

మర్పల్లి, డిసెంబర్ 30 : ప్రభుత్వం అమలు చేస్తున్న ఆరు గ్యారెంటీ పథకాలను అర్హులైన ప్రతి ఒక్కరూ దరఖాస్తు చేసుకోవాలని జడ్పీ సీఈవో జానకీరెడ్డి అన్నారు.. శనివారం మండలంలోని తుమ్మలపల్లిలో నిర్వహించిన ప్రజాపాలన గ్యారెంటీ పథకాల స్వీకరణను పరిశీలించారు.. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గ్రామ పంచాయతీల్లో దరఖాస్తులు అందుబాటులో ఉంటాయని, జిరాక్స్ సెంటర్లల్లో ఫారాలు అమ్మినట్లు తెలిస్తే కేసులు పెడతామన్నారు. అలాగే కల్‌ఖోడా, పెద్దాపూర్, నర్సాపూర్ పెద్ద తండాల్లో అధికారులు అభయహస్తం గ్యారెంటీ పథకాల దరఖాస్తులను స్వీకరించారు. కార్యక్రమంలో ఎంపీడీవో రాజమల్లయ్య, తహసీల్దార్ గణేశ్, ఏపీఎం మధుకర్, ఏపీవో అంజిరెడ్డి, ఆయా గ్రామాల సర్పంచులు, ఆయా శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.